# మానవ సేవ మాధవసేవ

## దేవుని గుడికి వెళ్ళేవారందరూ పీడిత మానవులకు సేవ చేస్తున్నారా?

-కె. మల్లికార్జున, బళ్ళారి

భారతదేశం పుణ్యభూమి, కర్మభూమి. మానవజన్మ కేవలం భగవంతుని కృపవలనే ప్రాప్తిస్తుంది. భగవదిచ్ఛవలననే మానవునిగా ఉండగలుగుతున్నాం. భగవంతుడు ప్రసాదించిన మానవజన్మ మనకు భగవత్కార్యములను చేయు సదవకాశమును కల్గించుట మహద్భాగ్యము. భగవత్కార్యములు చేయటం అంటే భగవంతునికి సహాయపడు శక్తి మనకు లేదు. భగవంతుని సేవించుటయే మన ప్రథమ కర్తవ్యం. మాధవుడు అనగా భగవంతుడు. మాధవునిచే సృష్టించబడిన ప్రాణులలో ఒక ప్రాణి మానవుడు. అట్టి మానవుని సేవించినట్లే పరిగణింపబడుతుంది. మానవుని సేవించడం అంటే ఏమిటి? ఇతర మానవునికి ఉపయోగపడు, ఉపకరించు పనిని చేయడమే ఇతరులను సేవించడం అవుతుంది. ఇతరులకు ఉపకారం చేయుటయే మన కర్తవ్యంగా భావించడం మనధర్మం.

సమస్త ప్రాణులకు మేలు చేసేవాడు భగవంతునితో సమానమవుతాడు. 'మంచిని కోరేవారు నిజమైన బంధువు. హితంకోరేవారు నిజమైన హితుడు. సాన్నిహిత్యం కోరుకునేవాడు నిజమైన స్నేహితుడు' అని విజ్ఞులు పేర్కొన్నారు. హితవచనం పలికి తోటివారికి సహాయ సహకారాలందించడం ఉత్తముల లక్షణం. అటువంటి ఉత్తమగుణములున్న వ్యక్తి అందరికీ ఆత్మీయుడై నిరంతరం సేవాగుణం కలిగి ఉంటాడు.

ఇతరులకు ఉపకారం చేయటం రెండు విధాలుగా ఉంటుంది. తనకు ఉపకారం చేసినవారికి ప్రత్యుపకారం చేయటం ఒక విధం. తనకు అపకారం చేసినవానికైననూ ఉపకారం చేయుట రెండవ విధం. అపకారికి ఉపకారం నెపమెన్నక చేయువాడే శ్రేష్ఠుడు. ఇతరులను, విశాలరూపమున ప్రపంచముగా, సూక్ష్మరూపమున మనదేశంగా తెలుసుకోవలయును. దేశమునకు చేయు ఉపకార విషయాన్ని ఆలోచించ వచ్చినచో, మనము 'దేశము నాకేమి ఉపకారం చేసింది?' అని ప్రశ్నించుకొనకూడదు. 'మన దేశమునకేమి చేసాం? ఏదైనా ఉపకారం చేయాలి?' అనే ప్రశ్నించుకొనవలెను. ప్రతిఫలమును లేదా ప్రత్యుపకారమును ఆశించక ఇతరులకు చేయు ఉపకారం అత్యుత్తమమైనది. అందులో 'త్యాగము' అనే విశేషగుణము దాగియున్నది. దారిద్ర్యమును అనుభవించుచున్నవాడు, వేరే గత్యంతరం లేక భిక్షాటన చేస్తాడు. అట్టి బిచ్చగానికి నీవు దానమిచ్చుటచే నీకు నీవే ఉపకారం చేసుకొనినవాడవగుదువు. దానమిచ్చువాడు ధన్యుడు. కానీ పుచ్చుకొనువాడు ధన్యుడు కాదు. అట్టి భిక్షగానికి దానమును ఇచ్చు అవకాశము నీకు లభింపజేసినందుకు పరమాత్మునికి కృతజ్ఞుడవై ఉండుము. బిచ్చగానికైనను దానమిచ్చిన పిదప 'పరమేశ్వరార్పణమస్తు' అని అనుకొని, అట్టి దానమిచ్చిన సంగతి మరచి పోవుట ఉత్తమగుణం, అట్టి బీదవానికి చేసిన ఉపకారము (సేవ) మాధవసేవగా పరిగణించాలి.


ఇతరులకు హాని తలపెట్టుట, లేదా చెడుచేయుట మనకు మనమే హానిచేసుకొనునట్లుగా తెలుసుకొనవలెను. ఇతరులకు మంచి చేయుటవలన వారికే కాక మనకు కూడా మంచియే చేకూరుతుంది. కర్మయోగమును అనుసరించి చేయబడిన ప్రతిపని ఫలితం దానిననుసరించియే ఉంటుంది. మనం చెడుకార్యం చేసినయెడల మనం బాధ ననుభవింపక తప్పదు. మనం మంచిపని చేసినయెడల తృప్తి చెందుటయే కాక మనమనస్సు ఆనందించును. స్వర్గమునందు ఏమి ఉన్నది మనకు తెలియదు. ప్రపంచమును మనము చూస్తున్నాము. ప్రపంచమంతయు దుఃఖమయము. బుద్ధభగవానుని మార్గంలో దుఃఖములను అంతమొందించుటకు మనము ప్రయత్నించవలెను. మనం మంచినే చేస్తూ, మంచిగా నున్నచో, ఆ మంచియే మోక్షమును ఒసంగును. నిష్కామముగా ధనకీర్తులను ఆశించక ఇతరులకు ఉపకారమును చేయు అతనికి ప్రపంచ స్థితిని మార్చగల శక్తి చేకూరును. ఇతరులకు సాయపడు ఉద్దేశ్యము కలవాడు. నిస్వార్థుడే కాక ఆధ్యాత్మిక చింతన కలిగిన వాడని చెప్పవచ్చును.

భగవంతుడు సర్వాంతర్యామి. అంటే అందరిలోనూ భగవంతుడు ఉన్నాడు. జీవిని ఆరాధించువాడే దేవుని ఆరాధకుడు. ఏ ఒక్కనికైనను నీవు ఏ కొంచెమైననూ సేవలను అందించినచో నీవు చేసిన సేవ సత్కర్మ అవుతుంది. అజ్ఞానమే మానవునికి దుస్థితిని కల్గించును. అజ్ఞానాంధకారకూపంలో పడియున్నవారిని, వెలుగులోకి రప్పించుటకు వారిలో జ్ఞానోదయము కల్గించు ఉపకారము చేయుము. ప్రకృతిలో అసమానతయున్ననూ అందరికీ జ్ఞానప్రాప్తికై సమాన అవకాశములు కల్పించవలెను. బలహీనులకు, రోగులకు సేవలను అందించుట పరమేశ్వరుని పూజించుటయే అవుతుంది. ఇతరుల కొరకే జీవించుచూ, ఇతరులకు ఉపకారము చేస్తూ అందులోనే తృప్తిపొందువాడు జ్ఞాని, నీ ముక్తి కొరకే నీవు త్యాగము చేయుట నిష్ప్రయోజనము.

ప్రకృతి మనకెంతో ఉపకారం చేయుచున్నది. ఏ ఫలాన్నీ ఆశించదు. ఉదా॥ మేఘుడు లోకానికి జీవనాధారమైన వర్షపు జల్లులను ఇస్తూ పుడమిని పునీతం చేస్తున్నాడు. మన శరీరంలో పుట్టిన వ్యాధి ప్రమాదకరమైనది. ఎక్కడో అడవిలో పుట్టినప్పటికీ మన వ్యాధిని పోగొట్టే ఔషధగుణములున్న మూలికలను అందిస్తూ పరోక్షంగా ఇవి మనకు ఉపకారం చేస్తున్నాయి. భగవంతుడు మనం చేసే మంచికార్యాలకు ప్రేరణ ఉత్సాహము కలిగిస్తున్నాడు. ప్రతివ్యక్తి పవిత్రభావనతో పొందు ఉత్సాహము నుండి ప్రేరితుడు కావలెను. అట్టి ఉత్సాహంతో సహాయ సిద్ధాంతం పాటిస్తూ సంఘమును ఉద్ధరించుటకు పోరాడవలయును. ప్రతివ్యక్తి దీనస్థితిలో యున్న బీద ప్రజలను సేవించుటయే భగవంతుని సేవయగును. రోగపీడితులకు మందులు సమకూర్చి, విద్యావిహీనులకు విద్యనొసగి, ఆకలితోనున్నవానికి కడుపార అన్నముపెట్టి సేవలందించినచో అట్టి సత్పురుషునికి శాంతి కలుగుతుంది. నిస్సహాయులకు, బలహీనులకు, బీదజనులకు, నిస్వార్థసేవలను అందించినవాడు భగవంతునికి మహా ఇష్టుడు. అట్టి వ్యక్తి సేవలు పరమాత్ముని కందించిన సేవలుగా గుర్తించబడి, మోక్షసాధనకు దారి కలుగజేయును. **మానవ సేవయే మాధవసేవ** ముమ్మాటికీ నిజమని గ్రహించాలి. సేవా సిద్ధాంతమును ఆచరణలో ఉంచువాడు ధన్యుడు. ఇతరులకు ఉపయోగపడనివానితో స్నేహములు చేయడం శ్రేయస్కరం కాదు. ●




అశోకా-T శాండల్‌ఉడ్ - టాల్కం పౌడర్సు మరియు అశోకా-T ఆమ్లా బ్రిలియంటైన్



# అరగొండ నుంచీ వచ్చిన ఆరడగులు ఔషధీ ప్రముఖుడు

## - పై మాఘమ్ ప్రతాపచంద్రారెడ్డి -

### - అపోలో గ్రహం వెళ్ళినంత స్థాయికి ఎదిగాడు!! -



**దేశంలో తొలిసారి కార్పొరేట్ ఆసుపత్రుల సంస్కృతిని ప్రారంభించిన వ్యక్తి అపోలో చైర్మన్ 'పద్మవిభూషణ్' డా॥ ప్రతాప్ చంద్రా రెడ్డి. చిత్తూరు జిల్లాలో గ్రామంలోని రైతుకుటుంబంలో పుట్టి వైద్యుడై దేశ వైద్యరంగ స్వరూపాన్ని మార్చేసారు.**

**అపోలో ప్రతాపచంద్రరెడ్డి ఊర్ధ్వ దృష్టే అంతపెద్దవాణ్ని చేసింది. అది అరగొండ ఆంజనేయుని అనుగ్రహం - ఆంజనేయుని చేతుల్నుంచీ సంజీవని పర్వతంలోని అర- కొండపడిన భూమి బలం- అని అస్మదీయుల అభిప్రాయం!**

ప్రతాపరెడ్డి తండ్రి పైమాఘం రాఘవరెడ్డి చిత్తూరుజిల్లాలోని అరగొండ గ్రామం పెద్ద. ఆ గ్రామం పెద్దదీ కాదు, చిన్నదీ కాదు. కానీ పౌరాణికంగా ప్రాధాన్యతగల గ్రామం. హనుమంతుడు సంజీవని పర్వతాన్ని ఒంటిచేతిపై మోసుకుని వెడుతుండగా ఓ అరకొండ ఆ కుగ్రామ శివార్లలో పడిందనీ ఆ కారణంగా ఆ గ్రామానికి 'అరకొండ' యనేపేరు ఏర్పడి అరగొండగా మారిందని పెద్దలు చెబుతారు.



**తం**డ్రి తండ్రి అంటే తాత మునిస్వామిరెడ్డిగారు ఆ గ్రామ పెద్దే! ఊరివాళ్ళమంచీచెడ్డలు చూస్తూ, ఆ గ్రామీణుల మనసులు దోచుకున్న రెడ్ల వంశం కావడంతో ఆ వూరి వారందరి క్షేమ ప్రదాతయిందీ **పైమాఘం కుటుంబం.** ఇప్పటికీ ఆ వంశంవారు ఆ వూరిమంచి చెడ్డలు చూస్తున్నారని, పైమాఘం సుగుణాకరరెడ్డి ఆహ్వానం మేరకు వారు పంపిన కారులో అరగొండ వెళ్ళి ఆ వూరూ, ఆ వూరి ప్రజలకు వారు చేస్తున్న మంచి పనులను ప్రత్యక్షంగా చూచిన అవకాశం కల్గింది. ప్రతిపౌర్ణమీకి ఆ అరగొండపై వెలసిన ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలూ, ఉత్సవాలు చేస్తారు. ఆ ఉత్సవాలకు ఆంధ్రదేశంలోని పీఠాధిపతులను ఆహ్వానిస్తూంటారు. నేను వెళ్ళిన సంవత్సరం విశ్వయోగి విశ్వంజీని ఆహ్వానిం చారు. ఆ సందర్భముగా నాకు అరగొండ గ్రామం దర్శించే అవకాశం నాకు కల్గింది. అప్పటికే ప్రతాపరెడ్డి చెన్నయ్ మహానగరంలో అప్పోలో ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో నిర్మించడం జరిగింది. అయితే స్వగ్రామం అరగొండలో ఓ స్థాయిలో అపోలో ఆసుపత్రిని కట్టినట్లు తెలియదు. కానీ నేను వెళ్ళిన సందర్భంలో సుగుణాకరరెడ్డి అరగొండలోని అపోలో ఆసుపత్రిని చూచే అవకాశం కల్గించారు. అప్పట్లోనే నిపుణులైన వైద్యులు అక్కడ పనిచేస్తూండడం, విషమ వ్యాధిగ్రస్తులైన రోగులు అక్కడకు వచ్చినపుడు, మద్రాసు అపోలో ఆసుపత్రిలోగల వైద్యనిపుణలతో టెలిఫోను సంధానంగా వ్యాధి తీవ్రతను గురించి సంప్రదించి వారి సలహాలతో ప్రత్యేక చికిత్సను చేయడం నాకెంతో ఆనందాన్నీ ఆశ్చర్యాన్నీ కలుగ చేసింది. చాలవరకూ గ్రామీణ రోగులకు ఉచితంగానే వైద్యం జరుగుతుంది. అటు ఆలయానికీ- ఇటు ఆరోగ్య సౌకర్యానికి వారి వంశీకుడు సుగుణాకరరెడ్డి సంధాన సారథ్యం నిర్వహిస్తూన్నారు. ఇదో దశాబ్దంన్నర క్రితం విశేషం. పైమాఘం వంశంవారి స్వగ్రామ అభివృద్ధినీ, అభ్యున్నతినీ అప్పుడే చూసాను. ప్రతాపరెడ్డి వివిధ నగరాల్లో నెలకొల్పిన అపోలో ఆసుపత్రుల నిర్వహణా బాధ్యతలవల్లనో యేమో అరగొండలోని వ్యవహారాలన్నిటినీ సుగుణాకరరెడ్డిగారే చూచుకుంటూండేవారు. ఆయన చెన్నయ్‌లో నివాసం ఏర్పరచుకున్నప్పటికినీ అరగొండలో అర్ధశరీరం, చెన్నయ్‌లో అర్ధశరీరం ఉన్నట్టుగా మనసును ప్రవహింపచేసే మహామనిషి.

ఇక్కడ సుగుణాకరరెడ్డి గురించీ కొన్ని విశేషాలను చెప్పకపోతే పాపం చేసినవాడినౌతాను.

ప్రతాప్ సి.రెడ్డి కుటుంబీకులెంతో గ్రామంలోనే ఉండి కృషి చేసినంతగా - ఆయన అరగొండ గ్రామంపై- ఎక్కువ దృష్టిని సారించలేకపోవడంతో సుగుణాకరరెడ్డి తాతతండ్రుల బాధ్యతలను నిర్వహిస్తూ వచ్చారు. అరగొండ గ్రామంలో ముస్లిముల కొక మసీదునూ, హరిజనులూ, వెనుకపడ్డవారి పేటలలో- శ్రీరామాలయం కమ్యూనిటీ హాలులను నిర్మించి సమమతాభిలాషులుగా అనిర్వచనీయమైన కృషిని చేసారు. ఆ గ్రామంలో ఉన్న మత సామరస్యాన్ని కన్నులారా చూచి ఎంతో ఆనందం పొందాను. ఇలా అన్ని గ్రామాల్లోనూ గ్రామపెద్దలు వ్యవహరిస్తే గ్రామాల్లో కక్షలూ, కార్పణ్యాలు ఉంటాయా? ఆ గ్రామ మట్టిలోని అణువణువునూ అవగాహనం చేసుకోవడానికి సుగుణాకరరెడ్డి, మరోరోజు యెక్కువగా ఉండే అవకాశం కల్పించారని ఇప్పటికీ అనుకుంటున్నాను.

అయితే నాకు అపోలో అధినేత ప్రతాపచంద్రరెడ్డిగారితో 'ప్రముఖాంధ్ర' ప్రేరణాచార్యులూ పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్‌స్వామివారు అనుగ్రహం కారణమని యిప్పటికీ భావిస్తున్నాను. ఇందులో పి.వి. రమణయ్య రాజా చిన కుమారుడు కృష్ణారావు పాలుకూడా ఉన్నది.


ప్రతాప్ సి. రెడ్డి తన ఆసుపత్రికి 'అపోలో' యని నామకరణం చేయడానికి ఓ కారణం కూడా ఉన్నది. ఆ రోజుల్లో అమెరికా అపోలో ఉపగ్రహాన్ని ప్రయోగించి విజయాన్ని సాధించింది. ఆ పేరునే ఆయన సంతానం సూచించేసరికి 'ఓకే' అన్నారు. ముచ్చటగా తేలికగా పలికే మూడక్షరాల పేరును నిర్ణయించారు. పలుకడానికి పలుకల్లో కొత్తదనం సంతరించుకోడానికీ- ఆకాశస్థాయి అంతటి అదృష్టం సాధించడానికి రాచబాట వేసింది.

గ్రామంలోని వ్యవసాయ కుటుంబంలో పుట్టిన ప్రతాప్ సి. రెడ్డి పైస్థాయి చదువులకు వెళ్ళడానికి తాతతండ్రుల ఔన్నత్యమూ, వారికి గ్రామంలో ఉన్న అపారగౌరవం, ఒక్కణ్ణయినా ఉన్నతవిద్యాపారంగతుణ్ణి చేయాలనెడి కుతూహలం, వారి వంశంతో సన్నిహిత అనుబంధం కల ప్రముఖ విద్యావేత్త సి.ఆర్. రెడ్డిగారు మరో కారణం.

చిన్నప్పుడు పాఠశాలలో ప్రతాప సి. రెడ్డి కుదురుతనం లేనివాడు, అల్లరి విపరీతంగా చేసేవాడు. స్కూల్ హెడ్‌మాస్టర్ డేనియల్ చేతి బెత్తం దెబ్బలు

(తరువాయి 18వ పేజీలో)

# శివం - శంకరం - శుభకరం



## శివుడు హిమవత్పర్వతశ్రేణీ అగ్రభాగాన్నే కాదు! ఆలయాల్లో లింగాకారంలో జలాభిషేకాలతో సంతృప్తుడవుతున్నాడు!

శివుడు హిమవత్పర్వతశ్రేణీ అగ్రభాగము కైలాసముననేకాక లింగాకారంలో భువిపై గల ఆలయాల్లోనూ ఉన్నాడు. జలంతో ఆయన్ను అభిషేకిస్తేచాలు జలజలా వర వర్షధారలను కురిపింపచేస్తాడు. ఎంతో శ్రద్ధతో పూజచేసుకోవాలనుకుంటూ ఏవేవో పనుల కారణంగా ఆలస్యాన్ని చేసుకుని, పూజ దగ్గరకొచ్చేసరికి మరింత వేగంగాను, అన్ని శివఅష్టోత్తర శతనామాల దగ్గరకొచ్చేసరికి మరికాస్త వేగవంతంగాను, కార్యక్రమం జరుగుతూండటం అనుభవంలో కనిపిస్తూండే సత్యం. ఇదెవరినో తక్కువ చేయటానికి, పరిహాసించటానికీ చెప్పబడుతూన్న విషయం కాదు గాని, 'నామాల్లో దాగిన అర్థాన్ని గ్రహించి, అలాగే ఆ లింగరూపాన్ని గాని పరిశీలించినట్లయితే ఆద్యంతముల్లేని భువివ్యాపక మహాస్వరూపునిగా ఎన్ని రహస్యాలు తెలుస్తాయో వాటిని తరువాతి తరానికి అందించకుండా పోతున్నామని చెప్పటానికి మాత్రమే. ఈ నేపథ్యంలో శివరూపాన్నీ, కొన్ని నామాలనీ విశదీకరిస్తున్నాం.

### వ్యోమకేశుడు

'వ్యోమకేశాయ నమః' అనేది ఓ నామం. వ్యోమ అంటే ఆకాశమని అర్థం. ఆ ఆకాశమే తనకి శిరోజాలుగా కలిగినవాడనేది ఈ నామానికర్థం. దీనికి ఇంతమాత్రమే అర్థమని చెప్తే కానీ తెలియదు. **(తరువాయి19వ పేజీలో)**

**(17వ పేజీ తరువాయి)**

తిన్నవాడు. అయితే ఆ దెబ్బలు గాంధీ నెహ్రూలకు జేజేలు చెప్పిన కారణంగా తగిలిన దెబ్బలనీ, ఆయన ఆంగ్లేయుడవడంతో కొట్టాడని ఓ కారణం చెబుతారు. చిత్తూరులో జరిగిన ఓ గాంధీ సభకు వెళ్ళి తిరిగి వస్తూండగా, తోటి విద్యార్థులతో తన్ను కూడా పోలీసులు అరెస్టుచేసి తీసుకుని స్టేషనులో పెట్టారనీ, తాతయ్య వచ్చి విడిపించారని కూడా ఒక పత్రికలో చదివాను. బ్రిటిషు వారి కాలంలో కూడా వారి తాతతండ్రుల కంతటి ప్రాధాన్యమూ, ప్రాచుర్యమూ ఉందని తెలుస్తూంది. ఈ అల్లరి ప్రతాపుడే మద్రాసు లయోలా కాలేజీలోనూ, స్టాన్లీ మెడికల్ కాలేజీలోనూ ఉన్నతవిద్య, వైద్యవిద్యాభ్యాసాలు చేసారు. వైద్యకళాశాలలో పనిచేస్తున్నపుడు కాలేజీలో విద్యార్థియూనియన్‌లో చురుకుపాలుతో పనిచేస్తూ అప్పటి భారత ప్రధాని నెహ్రూను- విద్యార్థి యూనియన్ ప్రారంభించే ముందు కలిశారు. యూనియన్ ప్రారంభిస్తున్నామని చెప్పగానే- నెహ్రూ కోప్పడుతూ యూనియన్లెందుకు, చక్కగా చదువుకోండి- అంటూ సూచనలిచ్చారని- దానికెంతో ప్రశాంతంగా "మేము యూనియన్ స్థాపించేది ధర్నాలు, రాస్తారోకోల కోసం కానేకాదు, విద్యార్థులకవసరమైన సాయంచేయడానికీ, పొందడానికీ" అని అంటే భారతప్రధాని నెహ్రూ సంతోషించారన్న విషయం, వినయ సంపన్నం ప్రతాప సి.రెడ్డిలోని టర్నింగు పాయింటుకు నిదర్శనం. ఆ తరువాత ఆయన ఉన్నత విద్యకోసం అమెరికా వెళ్ళి, ఉత్తీర్ణుడైన ఉత్తరక్షణాలలోనే స్వదేశానికి తిరిగిరావడం, తండ్రికిచ్చినమాట నిలుపుకోవడమైనది. అప్పుడొక విచిత్ర సంఘటన ఆయన్ను మరోమంచి మలుపుతిప్పింది. హృద్రోగికి వైద్యం చేస్తూండగా, అతడు మరణించడం ఆయన్ను ఎంతో కలచివేసింది. అమెరికాలో కూడా వైద్య చికిత్సలందచేస్తున్నదీ మనవారే! కానీ వారికేమాత్రమూ తీసి పోము. అయితే అక్కడున్న ఆధునిక సౌకర్యాలనూ, ఔషధీచికిత్సా యంత్రాలను మన దేశానికి తెచ్చుకుంటే- ఇలాటి ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉండదని - మద్రాసులో ఆధునిక వైద్య చికిత్సా విధానాన్ని ప్రవేశపెట్టి- ఈనాడెంతో స్థాయికి ఎదిగిన తెలుగువాడు చిత్తూరివాడూ, అరగొండ నుంచీ వచ్చిన ఆరడగుల ఆజానుబాహుడు ప్రతాప సి. రెడ్డి. ఆయన కుమార్తెలిరువురూ ఆసుపత్రి నిర్వహణలో రెండు నేత్రాలుగా ఉన్నారు. (ఈ వ్యాసంలో ఆయన బాల్య చిలిపిచేష్టలనూ, తిన్నదెబ్బలనూ, పొందిన అనుభవాలను, పెంపొందింపచేసిన కార్పొరేట్ ఆసుపత్రి రంగాన్ని స్పృశింపచేయడమే ఈ వ్యాస ముఖ్యోద్దేశం.) ●


Beautiful City - Beautiful Hotel




Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

(18వ పేజీ తరువాయి) పంచభూతాల్లోనూ కొన్ని కొన్ని రహస్యాలు దాగున్నాయి. మొత్తం రహస్యాలన్నింటికీ ఓ నిధీ వంటిది ఆకాశం. ఆ ఆకాశం నుండి వాయువూ, వాయువు నుండీ అగ్నీ, అగ్ని నుండి నీరూ, నీటినుండి నేలా, నేలనుండి ఆహారానికి సంబంధించిన మొక్కలూ... వాటిని తినడం ద్వారా సకల ప్రాణులూ జీవిస్తున్నారు. (ఆకాశ ద్వాయుః.. అన్నాత్ ప్రజాః) అంది ఉపనిషత్తు. మిగిలిన నాలుగు భూతాలకీ మూలమైన ఆకాశమనేది ఎన్నెన్నో రహస్యాలని తెలియచేయగల శక్తివంతమైనది. అందుకే విజ్ఞాన శాస్త్రపరిశోధకులెప్పుడే తమ పరిశోధనలని అంతరిక్షాన్ని కేంద్రంగా చేసుకునే సాగిస్తూంటారు. ఐన్‌స్టీన్ వంటి శాస్త్రవేత్త కూడా 'ఆకాశాన్ని అంతులేని వింత అని ఊహించలేని వీలులేని రహస్యాల నిధి' అన్నాడు.



అలాంటి అనంత ఆకాశం శంకరునకు శిరోజాలు. శిరోజాన్ని పెకలించితే ఎలా కన్పించీ కన్పించకుండా ఉంటుందో అలాటి శిరోజ సమూహాలతో శివుని శిరసు కళకళలాడుతూంటుంది. అనేక సూక్ష్మ రహస్యాలను తనలో ఇముడ్చుకుని ఉన్నది. అందుకే ఇప్పటికీ నాకు వాడి గురించి ఇన్ని రహస్యాలు తెలుసంటూ తల జుట్టుని పట్టుకుని చెప్తుంటాం. అలాటి ఆకాశ రహస్యాలన్నింటినీ తనదిగా చేసుకున్న శిరసు కలవాడు శంకరుడని నామార్థం. శంకరుని శిరసు ఆకాశం కాబట్టి ఆకాశంలో ఉండే చంద్రుడాయనికి ఆభరణంగా ఉంటాడు. (హిమాంశు శేఖరః) చల్లని కిరణాలు కలచంద్రుడే తన ఆభరణంగా కలవాడు. నక్షత్రాలు కూడా ఆయన శిరోజాలకి అలంకారంగా ఉంటాయి. (ఆహార్యం చంద్రతారాది తం వందే..)

తనికి ఆ శిరసే ఆకాశం కాబట్టి అక్కడ ప్రవహించే గంగ ఆయన శిరసు మీద కన్పిస్తూంటుంది. గంగని ధరించిన దైవం కాబట్లే ఆయన్ని 'గంగాధరుడు' అని పిలుస్తారు. ఇంతటి శాస్త్ర రహస్యం ఇక్కడ గోచరిస్తుంటే కవులు తమదైన ధోరణిలో శంకరుని భార్య పార్వతీ అనీ, కాలక్రమంలో ఆయన గంగమ్మ మీద మనసు పడ్డాడనీ, ఆమె ఆయన తలనెక్కి కూర్చున్నదని, దాంతో గంగా పార్వతులకి సవతి పోరుందని చెబుతూ శాస్త్రవిషయాన్ని పక్కకు తప్పించారు. గంగాగౌరీ సంవాదం సృష్టించారు.

**గంగాధరుడు**

గంగ అంటే స్త్రీ కాదు. గంగ అనేది జ్ఞానానికి సంకేతం. అందుకే అలా ప్రవాహంలా ఉపన్యాసం సాగిపోతుంటూ, దాన్ని గంగా ప్రవాహంతో పోల్చి చెప్తాం. జ్ఞానమనేది శిరసులో కదా నిక్షిప్తమై ఉంటుంది! అలా జ్ఞాన గంగని తన శిరసులో గల శంకరుడు దాన్ని తలా కొంచెం పంచిపెడితే తనని మరెందరో కూడా మించిపోతారనే దృష్టితో ఉండడు. తనకున్న జ్ఞానాన్ని పదిమందికీ పంచడమే సరైనదని మనకి సూచిస్తూ తన తలమీద ఉన్న గంగమ్మ నోటినుండి ఓ జలధార కిందికి పడుతున్నట్లుగా చిత్రంలో కన్పిస్తారు. జ్ఞానవంతుడైన ఎవరైనా తనకున్న జ్ఞానాన్ని తన కిందివారికి పంచి తీరాలని చెప్తున్నాడన్నమాట. **అధీతి బోధా చరణ ప్రచారణైః....** చదువుకోవడం (అధీతి) దాన్ని ఇతరులకి అర్థమయ్యేలా చెప్పడం (బోధ) దాన్ని తాను అనుచరించడం (ఆచరణ) ఆ చదివి విన్నదాన్ని ప్రచారం చేస్తూ ఉండటం (ప్రచారణం) అనేవి విద్యకున్న నాల్గు దశలు. అలా చేసిన వ్యక్తినే పండితుడనాలి. అందుకే గంగమ్మ నోటి నుండి జలధార నాలుగుగా విడివడుతూ నేలకి చేరుతూ కన్పిస్తుంది. **'అసౌ యో వసర్పతి నీలగ్రీవో విలోహితః...'** అని నమక మంత్రం చెప్తుంది. శంకరుడు సాక్షాత్తూ సూర్యుడే అని ఈ మంత్రం నిరూపిస్తుంది. సూర్యుడు ఆకాశంలో ఉంటాడు. శంకరుడు నేలమీద ఉంటాడు. సూర్యుడు మనకి ప్రసాదించేది వర్షాన్ని (ఘనవృష్టిః అపాం మిత్రః) అలాంటి వర్షం కావాలంటూ మనం కోరాలి. మనమంతా ఆ సూర్యుని వద్దకెళ్లాలి. అది దుస్సాధ్యం.. మరేం చెయ్యాలి?

రాజధాని ఉండే ప్రదేశంలో ప్రభుత్వ సచివాలయం ఉన్నా, ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నుని మనం చెల్లించవలసివస్తే రాజధానికి వెళ్ళనక్కరలేకుండా ఎలా ఆ ప్రభుత్వానికి మనం నివసించే ప్రదేశంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయంలో చెల్లిస్తున్నామో అదే రీతిగా వర్షాన్నిచ్చే సూర్యునికి చేసుకోవలసిన విన్నపాన్ని శంకరునికి నివేదించుకుంటూ శివలింగానికి అభిషేకిస్తూ తెలియచెయ్యాలి. అభిషేకానికి ఆయన సంతసించడంతో శుభంకరుడంటున్నాం.

ఇదేతీరుగా ఏ సూర్యుడు బుద్ధికి అధిష్ఠానంగా ఉంటూ బుద్ధివికాసాన్ని కలిగిస్తున్నాడో, ఆ బుద్ధి శక్తి పెరగడం కోసం శంకరుణ్నే మనం పూజించాలి. ఇది నిజం కానీ, మూడేళ్ళ బుజ్జిగాడి పిడికిలిని తన పిడికిలిలో సున్నితంగా బిగించి, దాటిలో బలపాన్ని పెట్టి అక్షరాభ్యాసమనే పేరిట, చదువుల తల్లి అయిన సరస్వతి పేరునీ, అలాగే విద్యలకెల్ల ఒజ్జ అయిన వినాయకుని పేరునీ రాయించకుండా **నమశ్శివాయ సిద్ధం నమః** అనే గురువులురాయిస్తూన్నారు.

**రూపంలో కూడా శివ సూర్యులొక్కరే**

నీల– నీలిరంగు కల గ్రీవః – మెడకలిగినవాడు; వి–విశేషంగా అంటీ మరింత, లోహితః – ఎర్రని శరీరచ్ఛాయ కలవారూ ఇటూ సూర్యుడూ అటు శివుడూ అని తీర్మానిస్తోంది. **'నీలగ్రీవో విలోహితః'** అనే మంత్రం.

84 లక్షల ప్రాణులనీ వాటికి సంబంధించిన వివిధ ఆహారాలనీ, అవి నిత్యం తినబడుతూంటే తరిగిపోకుండా ఉండేలా ఎప్పటికప్పుడు చిగురించే మొక్కల్నీ (హరికేశేభ్యః..), ఒకే ఆహారపదార్థం కాకుండా ఒక్కో ప్రాణికీ అనేక ఆహారపదార్థాలనీ నువ్వులు గోధుములు – యవాశ్చమే మాషాశ్చమే తిలాశ్చమే గోధూమాశ్చమే.. ఇలా అడక్కుండా నేనిస్తూంటే, ఈ ద్రవ్యాలని సద్వినియోగపరచుకోకుండా ఎందుకు వ్యర్థపరచుకుంటున్నారనీ ద్వేషం, అసూయ, పగ.. మొదలైన వాటితో కూడి ఐకమత్యంతో ఉండటం లేదనీ, ఆయన తన కన్నులని ఎర్రజేస్తే, ఆ ఎర్రని కన్నులు 'రుద్రుడు' అనే పేరుని తనకి కల్పించాయి. ఆ పేరుని మన ప్రవర్తన ద్వారా మనం ఆయనకి తెప్పించామే తప్ప, ఆయన ఎప్పుడూ (స్మేరాననః) చిరునవ్వుతో కనిపించే బేల శంకరుడు. (బోళా శంకరుడని పేరొచ్చింది. అమాయకుడని సరైన అర్థం)

**తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి! తన్నో రుద్రః ప్రచోదయాత్!**


**– డా॥ మైలవరపు శ్రీనివాసరావు వ్యాసం ఆధారంగా**

ధర రూ. 1000/- మాత్రమే

**ఇంద్రజాల తాయత్తు**

Indrajal Thayath

ఇంద్రజాల మొక్కలు అరుదుగా లభించే సముద్రపు మొక్కలు. పేరుకు తగినట్లే ఈ మొక్కలకు అద్భుత శక్తులున్నాయి. దీని ప్రస్తావన, శక్తి గురించి రావణ సంహిత, విశ్వసార, దావరతంత్ర మొదలగు అనేక పవిత్ర గ్రంథాలలో వివరింపబడివుంది. ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే ఆర్థిక ఇబ్బందులు ఒక కొలుక్కి వస్తాయి. మొండి బాకీలు వసూలౌతాయి. ఎప్పుడో తర్వాత రావలసిన పదవి, ప్రమోషన్, ధనలాభం ఇప్పుడే దక్కుతుంది. రాజకీయనాయకులు, ఉద్యోగస్తులు, అధికారులు, వ్యాపారస్తులు, విద్యార్థులు, అవివాహితుల ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే వారి జీవితంలో ఊహించని మార్పులు సంభవిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి కలిగిస్తుంది. ఈ తాయత్తు ధరించిన వారిపై ఎవరూ చేతబడి చేయలేరు.



– ముల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర వస్తువు కావల్సినవారు మాకు ఫోన్ చేసి అడ్రస్ తెలియజేస్తే పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్‌మాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

భక్తిటుడే పవిత్ర సామాగ్రి పరిశోధన నిలయం

Bakthitoday Pavithra Saamagri Parisodhana Nilayam

Balabharathi Nilayam, 49/21A, Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024

Ph. : 044-24837505, 09840259871

Visit : www.bakthitoday.blogspot.com www.indiamart.com/bakthitoday-pavithra



# మాతృభాష తెలుగును తమ గుండెల్లో నింపుకుంటున్న మలేషియా తెలుగువారు!

భక్తిరసోన్మక్తానందం కల్గించే భాషల్లో తెలుగు భాషంతటి స్వరలయబద్ధమైన భాషను బోలిన మధురమైన భాష మరొక్కటి ప్రపంచ దేశాల్లో లేనే లేదు. అలాగే తెలుగు వారుండని దేశాలు ప్రపంచంలోనే లేవు. నీటిబొట్టు ప్రమాణం గల దేశంలో కూడా తెలుగువారున్నారు.

ముత్యాలసరముల వంటి సుందరమైన లిపితో, స్వరబద్ధంగా జనించిన భాష తెలుగుభాష. మాట, లిపి, వ్యాకరణం– ఈ మూడు విశేషాలతో ఒకేసారి పుట్టిన ఒయ్యారి భాష తెలుగు. మన భాషకన్నా మరొక సొగసు భాషలేదు. వాగ్గేయకారుల సంకీర్తనం, నాట్యాచార్యుల జావళులూ, జానపదుల జానపదాలతో వేల ఏళ్ళక్రితం పుట్టింది. ఇంకా ముందుకు వెడితే తెలుగువాడి జనన మూలాలు పదివేల సంవత్సరాల నుంచీ ఇరవై అయిదువేల సంవత్సరాల క్రితం నుంచీ ఉందనీ, లక్ష సంవత్సరాలన్నప్పటికినీ ఆశ్చర్యపోరాదనీ దీర్ఘ దర్శనాదృష్టి కల పెద్దలు అంటారు.ఇందుకు నిదర్శనంగా ఒక కోటీ ఎనభై ఆరు లక్షల ముప్పై ఆరువేల సంవత్సరాల క్రితంగల శ్రీరామకథనే ఉదాహరణగా తీసుకోవచ్చు. కౌసల్య, దశరథుని ఇతర పత్నులూ (సుమిత్ర, కైకలుగాకుండా) విశ్వామిత్రుని సంతానంలోని కొందరు ఆంధ్రులున్నారన్న సత్యం జగమెరిగిన సత్యం.

తెలుగు అక్షఱ సంపుటి బీజాక్షఱ సంపుటియనీ, వేదజనితమైనదనీ పూజ్యశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామివారు, న్యూజెర్సీలో జరిగిన 'ఆటా' తెలుగు మహాసభలందు యిచ్చిన కీలకోపన్యాసం యింకా నా స్మృతిపథంలో ఉన్నది. ఆ సభలకు మలేషియా తెలుగు సోదరులు వచ్చిన గుర్తున్నది. వేదజనిత మైన తెలుగుభాష అన్నప్పుడెంత పురాతన భాషయో గ్రహించవచ్చు. ఆనాటి తెలుగు తల్లులు బిడ్డలకు బొజ్జమీద నీళ్ళు పోస్తూ 'శ్రీరామరక్ష శ్రీరామరక్ష వెయ్యేళ్ళ రక్ష' అనడం ఆచారంగా వస్తున్నది.

**ఎందాక కులధరావళు**
**లెందాక నదీనదంబు లిలవెలయునో–తా**
**నందాక రామకథ జగ**
**మందున్ స్థిరమగుచు వెలయు॥**

–అన్నట్టుగానే ధరాతలమున ధర్మాచార్యుడు రాముని నామం ఉన్నంతవరకూ తెలుగు భాష ఉండే తీరుతుంది. పలువేల సంవత్సరాల్నుంచీ తెలుగువారు వ్యాపారపరంగా, ఉద్యోగపరంగా పలు ప్రపంచ దేశాలు వెడుతూ వస్తూనే ఉన్నారు. తెరచాపల ఓడలలో కూడా దశానిర్దేశం లేకుండా ఓడలు చేరిన దేశాల్లో మనవాళ్ళు పాదంమోపి, ఉద్యోగం, వ్యాపారం, వృత్తులతో అక్కడి దేశస్థులతో కలిసిపోయారు. కొందరు తమ ప్రఖ్యాతినీ, చిత్తశుద్ధినీ, తమ ప్రతిపత్తి (ఐడెంటీ)ని నిలుపుకుంటూ, ఆ దేశ పౌరసత్వమున్నా, ఇంట తమ భాషా సంస్కృతీ, సాంప్రదాయాలను నిలుపుకుంటూ, వాచా, కర్మేణా తమ మాతృభాషకు వన్నె తెస్తూ వచ్చారు. తరాలవారీగా కొనసాగిస్తూన్నారు. నేను తిరిగిన ప్రపంచ దేశాల్లో మలేషియా తెలుగువారు తమ భాషా ఉనికినీ, భక్తి సాంప్రదాయ సంస్కృతినీ బహుభేషుగ్గా కాపాడుకుంటున్నారు. అక్కడి రబ్బరు తోటల్లో కూలీలుగా వెళ్ళినవారు, మాతృభాషా సాంప్రదాయాలను కాపాడుకుంటూనే తమ ఉనికినీ, ప్రత్యేకతనూ, విశ్వసతనూ అక్కడి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి ఆ దేశ ప్రధానిని తమ 150 సంవత్సరాల సుదీర్ఘవాస వాసితముల నెఱుకపరిచి ఓ బృహత్సభను జరుపడమెంతో తెలుగులకు విశిష్టతను కూర్చింది.

(మిగతా 21వ పేజీలో)


మనిషిలో కావలసినంత మంచితనం
ఉన్నది; పశుత్వమూ ఉన్నది! మంచి పెరిగిన
నాడు - మహిలో ద్వేషాలే ఉండవు!

## మలేషియా తెలుగు సంఘానికి మలేషియా ప్రధాని పదిలక్షల రింగిట్లు యిస్తామన్నారు

మలేషియా కోలాలంపూర్ ముఖ్యపట్టణంలో ఉగాది సంబారాలు శ్రీ జయనామ సంవత్సరం ఉగాది ననుసరించి గడచిన 5.4.2014న కోలాలంపూర్ ముఖ్యపట్టణం బ్రిక్‌పేర్టసు (లిటిల్ ఇండియా) స్థలములో మలేషియా తెలుగువారి ఉగాది సంబరాలు ఇంతవఱకు మనం కనివినీ ఎరుగని రీతిలో జరిగాయ్. ఈ ముఖ్యపట్టణంలో మలేషియా సహాయ మంత్రి గౌరవ డాక్ శ్రీ మొహిడేన్ యాషిమ్‌గారు మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభోత్సవం చేసారు. అటుపై ఈ సభ రాత్రి 11 గంటల వఱకు అతి వైభవంగాను జరిగినది. ఆటలపాటలతో మరియు డాన్సులు, గొబ్బిళ్ళు ఇంకా ఎన్నెన్నో వినోదమైన కార్యక్రమాలు జరిగాయి. వచ్చినవారందరిని ఆకర్షించేటట్లు చేసింది. కాబట్టి ఇంచుమించు పదివేలకిపైగా కలుసుకున్న మలేషియా తెలుగువారు ఈ వినోదమైన కార్యక్రమాన్ని చూడవచ్చిన ప్రముఖులను వివిధమైన భోజ్యంతో వివిధమైన పిండివంటలు గారెలు, బూరెలు, అరిసెలు పొంగడాలు మొదలగునవి మరియు పండ్లు వగైరాలు. వాటితో మసాలా కాఫీ, హైద్రాబాద్ టీ, ఇంకా మరికొన్ని తిన్నవారందరికీ ఆశ్చర్యం కలిగేలా చేసింది. గౌరవ మంత్రిగారు ఈ ఉగాది సంబరంలో కలుసుకొని మన తెలుగు సంఘానికి పదిలక్షలు మలేషియా రింగిట్లు ఇస్తామని వాగ్దానం పలికారు. మంత్రిగారి నోటివెంట ఆ వార్త పలికేసరికి సంబరంలో కలుసుకొన్న వారంతా జేజేలు పలికారు. ఆనందంతో పులకరించారు. ఇంతవఱకు ఈ ఉగాది కార్యక్రమాలు జయప్రదంగా జరగడానికి తమ శ్రమలను పాటించకుండా చేదోడువాదోడుగా యున్న మలేషియా తెలుగు సంఘం అధ్యక్షులు డత్ డాక్టర్ అచ్చయకుమారరావు బృందం యొక్క కృషి, పట్టుదలలే కారణం ఇంత ఘనంగా జరిపించినందులకు తెలుగువారంతా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకొనుచున్నాము.

**–పోలిశెట్టి సుబ్రహ్మణ్యం, పార్వతి**
**న్యూగ్రీన్ పార్కు, రవాంగ్ మలేషియా.**

# మరుగునపడిన మహారాజు మూర్తిరాజు



నీతి, నిజాయితీ, జాలి, కరుణ, దయ, దాతృత్వం, కోపం, ప్రేమ, నిర్మొహమాటం, ముక్కుసూటితనం, పట్టుదల, మొండితనం, నిర్భయం, వీటన్నింటి కలయిక మూర్తిరాజు. తన సర్వస్వమూ దానం చేసారు. ఆయన ఒక వ్యక్తికాదు వ్యవస్థ. మూర్తిరాజు గురించి తెలుసుకున్న కొద్దీ ఒక వ్యక్తి ఇన్ని పనులు ఎలా చేసారని ఆశ్చర్యం కలుగుతుంది. అనుకున్న పనిని సాధించడానికి ఎన్ని అడ్డంకులు వచ్చినా వెనుకాడని వ్యక్తిత్వం, చిన్నతనంలోనే అలవడింది. కొన్ని విలువలు ఏర్పరచుకొని, జీవితాంతం వాటికి కట్టుబడి ఉన్న వ్యక్తి, ఆ వ్యక్తిత్వమే ఎంతటివారికైనా ఎదురు నిలువగలిగిన శక్తి సమకూర్చింది.

తను పొందలేనివి తన ప్రజలు పొందాలనే బలీయమైన కోరికతోనే విద్యాలయాల స్థాపన చేసారు. తనకు పూర్తి స్థాయి విద్య లేకపోవడం వలన చాలా కోల్పోయానని, తన దేశీయులు అలా నష్టపోకూడదనే దృఢ సంకల్పంతో ఎన్నెన్నో విద్యాలయాల స్థాపన చేసారు. విద్యా సంస్థల ఆరంభానికి ఒక ఆలంబన అవసరమని తలచి తన తండ్రిగారిపేరిట 'శ్రీచింతలపాటి బాపిరాజు ధర్మసంస్థ'ను పశ్చిమ గోదావరి జిల్లాలోని తన స్వగ్రామం చిన నిండ్రాకొలను (పత్తేపురం)లో 1957లో నెలకొల్పారు. బాపిరాజు ధర్మసంస్థ పక్షాన మన రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో విద్యావ్యాప్తికి, స్త్రీ విద్యను ప్రోత్సహించడానికి మొత్తం 68 విద్యా సంస్థలను నెలకొల్పారు. ఐదు డిగ్రీకళాశాలలు, ఐదు జూనియర్ కళాశాలలు, మూడు సంస్కృత కళాశాలలు, ఒక ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ, ఇరవై ఎనిమిది సాధారణ ఉన్నత పాఠశాలలు, మూడు అప్పర్ ప్రైమరీ పాఠశాలలు, ఇరవై మూడు సంస్కృత పాఠశాలలను రాష్ట్రవ్యాపంగా నడిపించారు. ఇంతటి మహత్తర సేవలందించిన రాజుగారిని భారతావనిలో ద్వితీయ విద్యాప్రదాతగా రాష్ట్రపతి జ్ఞానీ జైల్‌సింగ్ సత్కరించారు.

ఒక మనిషి నమ్మితే అతనిపై పూర్తి విశ్వాసం ఉంచడం మూర్తిగారి నైజం. అలా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తన వారనుకున్న వారంతా వెన్నుపోటుపొడవడం బహుశా రాజకీయరంగంలో యుగయుగాలుగా జరుగుతున్నదే కావచ్చు. కాని చక్కగా నిర్వహిస్తున్న విద్యాసంస్థల్లో కూడా చిచ్చు పెట్టడం అన్యాయం.

మూర్తిరాజుగారి దాతృత్వం గురించి తెలియనివారుండరు. కర్ణుడు, శిబి వగైరాల గురించి కథలు కథలుగా చెప్పుకుంటాం. కానీ మనకు ప్రత్యక్షసాక్షి రాజుగారు. పద్దెనిమిది వందల ఎకరాల ఆసామి, తనకున్నదంతా దానం చేశారంటే ఎంతో ఆశ్చర్యం కలిగిస్తుంది. అంతేకాదు, ఇంకా, ఇంకా ఇవ్వాలనే తపన. ఒక సందర్భంలో తన దగ్గర ఉండి ఉంటే ఇంకా ఎక్కువ ఆర్థిక సహాయం అందించేవాడనని అన్నారంటే ఎంత బాధతో అన్నారో. తరువాత కూడా తన దగ్గర లేకపోయినా ఎవరైనా అడిగితే అప్పుచేసి సాయం చేసేవారు. ఆయన మంచి తనాన్ని ఆలంబనగా చేసుకుని, వారి దగ్గర నుండి ఆర్థికసహాయం పొందనివారూ లేకపోలేదు. రాగద్వేషాలకు అతీతం అనదగిన వ్యక్తి. తన ఏకైక కుమారుని మరణసమయంలో వారు ప్రదర్శించిన నిబ్బరం చెప్పుకోక తప్పదు. పరామర్శకు వచ్చినవారు దుఃఖసముద్రంలో మునిగిన రాజుగారిని ఎలా పలకరించాలి ఎలా ఓదార్చాలని బాధపడ్డారు.

---

(20వ పేజీ తరువాయి)

మలేషియా ప్రభుత్వం అందుకు ప్రతిగా ఓ తపాలా బిళ్ళను 'తెలుగుదనం' అంటూ విడుదల చేసి తెలుగువారికొక విశిష్టస్థానం యిచ్చింది. ఈ మధ్య మలేషియా రాజు, మలేషియా తెలుగు సంఘం అధ్యక్షుడు, ఉత్సాహవంతుడైన యువకుడూ, విద్యావంతుడూ, వత్తిరీత్యా డాక్టరైన అక్షయకుమార్ రావును 'డత్' అను ఉత్తమ బిరుదునిచ్చి గౌరవించడాన్ని ప్రపంచ దేశాల తెలుగులంతా గర్వించారు, గౌరవించారు. అన్యదేశంలో ముఖ్యంగా ముస్లిము దేశంలో తెలుగువానికింత ఉన్నత గౌరవం లభించడం యావత్తెలుగులూ గర్వించదగిన విషయం. అందుకు అచ్చయ్యకుమార్‌ను మరోసారి అభినందిస్తున్నాను.

మలేషియా తెలుగువారిలో ఎక్కడా కానరాని ప్రత్యేకత ఉన్నది. పండుగలు వచ్చినా, పర్వాలొచ్చినా తెలుగు కట్టుబొట్లను మరువరు. బిళ్ళగోచీ పంచె కట్టే మగవాళ్ళ నక్కడే చూసాను. కచ్చా బోసిన చీరను కట్టి, రవిక తొడుక్కుని, ఆపైన నిండుగా పంవిట వేసుకొనే ఆడవార్ని అక్కడే చూసాను. పరికిణీ కట్టుకుని గౌను వేసుకునే ఆడపిల్లల్నూ అక్కడ చూసాను. ముస్లిము దేశంలో ఉన్నప్పటికినీ గుడులూ, మందిరాలు కట్టుకుని, సామూహిక భజన గీతాలూ, సంకీర్తనలు పాడేవార్ని అక్కడే చూసాను. జనభా లెఖ్ఖల్లో తాము తెలుగువారమని చెబుతున్నారు. మలేషియా తెలుగు సంఘం, దేశమంతటా శాఖలు శాఖలుగా కార్యాలయాలు స్థాపించి, తెలుగు బోధన, సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుతున్నారు. కౌలాలంపూర్, రవాంగ్ వంటి ప్రదేశాల్లో తెలుగు శాఖలకు స్వంత భవనాలున్నాయ్. రవాంగ్ బజార్‌లో ఈ చివరనుంచీ, ఆ చివరి వరకూ ఇరుప్రక్కలా ఉన్న దుకాణాల నామఫలకములన్నీ గుండ్రటి తెలుగు అక్షరాలతో వ్రాయబడి ఉన్నాయ్. ఎక్కడ ఏ ఇరువురు తెలుగువారు కలుసుకొన్నప్పటికినీ తెలుగులోనే మాట్లాడుకుంటారు. మలేషియా తోటల్లో కూలీలుగా పనిచేయడానికి కోస్తా ఆంధ్రా నుంచీ వెళ్ళిన తెలుగువారు తరువాత తరం వారిని బాగా చదివించి, పోలీసుశాఖ, విద్యాశాఖ, పరిపాలనాశాఖల్లో పెద్ద పెద్ద ఉద్యోగాలు చేయిస్తున్నారు. ఇంజనీర్లు, డాక్టర్లుగా రాణిస్తున్నారు. మదిని సోమనాయుడు, భీశెట్టి నూకయ్య, పాల్‌నాయుడు, రామానాయుడు, కృష్ణ, లచ్చన్న, మూర్తి, సుబ్రహ్మణ్యం వంటి పెద్దతరం వారు నాటిన తెలుగు మహావృక్షాన్ని యువతరం ముందుకు వచ్చింది. మరిన్ని ఊడలతో బలం చేకూరుస్తున్న డా॥ అచ్చయ్య కుమార్‌రావు మలేషియా తెలుగు సంఘంలో కాలూనినప్పట్నుంచీ తెలుగువారి ప్రతిష్ఠను మలేషియా ప్రభుత్వ మెదడుల్లోకి ప్రవేశింపచేసారు. నన్నభిమానించే డా॥ అచ్చయ్యకుమార్ రావు అమేయ ప్రతిభా విశేషాల్నే విశేషంగా చెప్పుకోవాలి. మదిని సోమానాయుడు, అల్లు సుబ్రహ్మణ్యం, గోపిశెట్టి శ్రీరాములు తరచూ నాకు వ్రాసే ఉత్తరాలు, నా పట్ల వారు చూపే ప్రేమ డా॥ అచ్చయ్యకుమార్‌రావు, కుటుంబీకులు చూపే ప్రేరణే ఈ వ్యాసాన్ని వ్రాయించింది. పదవ ప్రపంచ తెలుగు సమాఖ్య తెలుగు మహాసభలు దిగ్విజయంగా జరిగాయని విన్నప్పట్నుంచీ మలేషియా వెళ్ళి మిత్రులను చూడాలనెడి సంకల్పం ఉన్నది. ప్రపంచ దేశాల్లోని తెలుగువారే కాదు! ఆంధ్రదేశంలోని తెలుగువారు కూడా మలేషియా తెలుగువారిని ఆదర్శంగా తీసుకోవాలి-యని స్వదేశాంధ్రులకు సలహాయిస్తున్నాను. డా॥ అచ్చయ్యకుమార్‌రావును దీర్ఘాయురారోగ్య సంపన్నులుగా వర్ధిల్లగలరని ఆశీఃశత మందచేస్తున్నాను. ఈ సందర్భంగా చిరకాల మిత్రులుగా, శ్రేయోభిలాషులుగా ఉన్న మదిని సోమనాయుడు భీశెట్టి నూకయ్య, లెంకటేశు, కృష్ణస్వామి (ప్రింటింగ్ ప్రెస్ అధినేత), ప్రసిద్ధ తమిళ రచయిత సెంగోట్టవన్, ఆయన కుమార్డు కౌలాలంపూర్‌లోని ప్రసిద్ధ చార్టర్డ్ ఆడిటర్నూ అభినందిస్తున్నాను. ●






# ఆస్కా తలపెట్టిన ఓ మంచి మేల్కార్యక్రమం మాతృవందనం!

## -తల్లి తండ్రుల పాదాలను పూజింప చేసిన ఘనత అధ్యక్షులు ఆదిశేషయ్య కార్యవర్గాన్ని అభినందించాలి-

**మా**తాపితరులను తొలిగా కొలిచి, ప్రదక్షిణ పూర్వకపు ప్రణతులందచేసిన వినాయకునికి తొలివందనం తెలుపాలి! ఇంతమంచి భావన కలిగి తల్లితండ్రులకు మాతృపితృవందనం చేయించిన 'ఆస్కా' అధ్యక్షులు శ్రీమాన్ ఆదిశేషయ్యగారికి 'తొలి' అభినందనం తెలియచేయాలి. తల్లితండ్రులను ప్రత్యక్షదైవాలుగా చెప్పే సంస్కృతి ప్రస్తుతపు విద్యావిధానంలో లేదు. అలా బోధించే సాంస్కృతిక సంస్థలూ లేవు. లేమొగ్గగా వున్న బాల్యంలోనే విశిష్ట సంస్కృతిపై ఆసక్తి కల్గిస్తే, ఆ పిల్లలు మంచి సంస్కారులవుతారు. Mother's Day, Father's Day యనే సామూహిక తద్దినాల సంస్కృతిని మన పిల్లలు అలవరచుకోకుండా ఉండడానికి క్రిదో చక్కని నిర్ణయం.

**దే**శాన్ని 2020 సం॥ము ధ్యేయంగా చేసుకుని ఎక్కడకో తీసుకుని పోతామంటారు. 2014 సం॥ములో ఎన్నికలు వచ్చాయ్. జూన్ నెలలో విభజింపబడిన తెలుగు రాష్ట్రాలూ ఏర్పడుతున్నాయ్! నా వంటివారి మనమునకు భయంగా ఉన్నది. **రా**ష్ట్రంగా ఏర్పడి మద్రాసును పోగొట్టుకున్నా, మద్రాసుతో పెనవేసుకున్న తెలుగువారి అనుబంధం వీసమాత్రమైనా బోసిపోలేదు. తల్లితండ్రులను పిల్లలను కనే యంత్రాలుగా భావిస్తున్న యీ రోజుల్లో- తెలుగువారికి పెద్దదిక్కుగా ఉన్న ఆంధ్రా సాంస్కృతిక సంఘం ముద్దుగా చెప్పాలంటే 'ఆస్కా'లో 'మదర్స్‌డే'యనే ఎంగిలిపీసు పదాలనువాడకుండా 'మాతృవందనం' పేరుతో తల్లిదండ్రుల పాదాలకు పూజచేయించడం- ఎంతటి అపూర్వ, అమేయ ఆనందం కలుగచేసిందో వర్ణించడానికి తెలుగు అక్షరాలు సరిపోవడం లేదు.

'అమ్మ' ఎంత కమ్మని పదం. బిడ్డను ప్రసవించడం అంటే ఆ తల్లి పునర్జన్మయెత్తిందనే చెప్పాలి. పదిమాసాలు మోసి ప్రసవించి, బిడ్డ ఆరోగ్యం కొఱకు ఆహార నియమాలను పాటిస్తూ, కనురెప్పలోని తన కంటి పాపకన్నా మిన్నగా కన్నపాపను పెంచడం, ఒకజీవి మరోజీవికి ప్రాణాన్ని యివ్వడమే! అందుకే తల్లికన్నా వేరు దైవం లేదు అంటారు. ఆ ఋణం తీర్చుకోవడం సాధ్యమా? ఇక తండ్రి బిడ్డలను తీర్చిదిద్దడంలో ప్రాథమిక విద్యాభ్యాసం నుంచీ వాడు ఉన్నత చదువులు చదివి, ఓ ఉద్యోగస్థుడయ్యే వరకూ- ఆయనపడే అహరహకృషి అనిర్వచనీయమైనది.

పిల్లలు పుడుతున్నారు. పెరుగుతున్నారు. విద్యావంతులవుతున్నారు. వారికి ఆ విద్య విజ్ఞానం ఉపాధిని పొందడానికే ఉపయోగపడుతున్నది. సంస్కృతి తెలియడం లేదు. యాంత్రిక జీవన ప్రపంచంలో మనస్ఫూర్తినిచ్చే ఆనందాన్ని ఇటు పిల్లలూ పొందడం లేదు; అటు తల్లితండ్రులూ పొందడం లేదు.

నూరుగురు పుత్రులను పొంది అంధుడైన ధృతరాష్ట్రుడుగానీ, కళ్ళుండీ గంతలు కట్టుకుని ప్రపంచాన్ని చూడని గాంధారిగానీ పుత్రవాత్సల్యం పొందలేదు. పుత్రులు మాతృపితృలాలన పొందలేదు. ఇక్కారణంగా ప్రేమ, వాత్సల్యము, అనురాగములెరుగని కౌరవులు క్రౌర్యంగా పెరిగారు. నన్నయ్యగారీ విషయాన్ని ఉదహరిస్తూ, మంచి పుత్రుడూ - మంచి వాక్యము మేలు అంటూ

**నుతజలపూరితంబులగు నూతులు నూరిటికంటే నొక్కబావి మేలు**

**యని ప్రారంభించి, సత్పుత్రుడూ సూనృతవాక్యము మేలు చూడగన్**

అన్నారు.

ఆస్కా వారు యేర్పాటు చేసిన కార్యక్రమం పార్వతీపరమేశ్వరుల పూజతో ప్రారంభమైంది. 25 మందికి పైగా దంపతులు, తమ సంతతితో పూజలో పాల్గొన్నారు. అనన్తరం ఆ పిల్లలు సుఖాసీనులైన తల్లిదండ్రుల పాదాలచెంత కూర్చుని వారికి పాదపూజ చేసారు. వారి నోటికి మిఠాయిలందించి తినిపించారు. విన్న నాకే ఆనందంగా ఉండి ఒళ్ళు పులకరిస్తుంటే, అక్కడ పూజలందుకున్న తల్లిదండ్రులకెంత ఆనందంగా ఉండి ఉంటుంది.

ఆనందంతో తబ్బిబ్బయిన ఓ దంపతులు- మా వూరిలో చిన్నతనంలో పూజలు, వ్రతాలూ చేసినపుడూ, మంచి పనులకై వెడుతున్నపుడూ తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించి, ఆశీస్సులు అందుకునేవారం. ఇప్పుడలాంటి సందర్భం 'ఆస్కా'వారి మాతృవందనం కార్యక్రమంలో కలుగడం మహదానందకరంగా ఉందని పులకించిపోయారు. ●

### సంస్కృతి తెలియజేయాలని... డాక్టర్ వాణీ సాయిప్రకాష్

**నా** గారాలపట్టి అభిజిత్. 17 సంవత్సరాల తరువాత పుట్టాడు. ఈ రోజున నా కొడుకు మాతృవందనం చేస్తుంటే నా హృదయం ఉప్పొంగిపోయింది. మన సంస్కృతి తెలియజేయాలని పూజ చేయించారు. నిజంగా అద్భుతంగా వుంది.

### చూసైనా నేర్చుకుంటారని : శ్రీలత

**మా** చిన్నప్పుడు ఏదైనా శుభకార్యం చేస్తే ఖచ్చితంగా పెద్దలకు పాదాభివందనం చేసేవాళ్ళం. మావారు సొంత ఊరైన నల్గొండలో అయితే ఇంట్లో పూజచేసిన ప్రతిసారి పెద్దలకు నమస్కరిస్తారు. ఈ కాలం పిల్లలకి అది తెలిసే అవకాశం లేదు. ఎందుకంటే ఇప్పుడు మనమే పూజలు చేయడం లేదు కదా! కనీసం చూసి అయినా నేర్చుకుంటారని మాతృవందనంలో పాల్గొన్నాం. ఇటువంటి కార్యక్రమాలు మరిన్నిచేస్తే, పిల్లలకు మన సంస్కృతి గురించి తెలుస్తుంది. పెద్దలతో బాటు పిల్లలూ అనిర్వచనీయమైన ఆనందంతో మునిగిపోయారు. ఈ కార్యక్రమానికి కడప చిన్నయామిషన్ నుంచీ ప్రత్యేకంగా విచ్చేసిన బ్రహ్మచారిణి విద్యాచైతన్య విచ్చేసిన అందరినీ ఆశీర్వదించారు. ఆ గురువిద్వణ్మిని ఆస్కా అధ్యక్షులూ, సభ్యులూ పండ్లూ ఫలములతో సత్కరించి, గురు ఆశీర్వచనం కూడా పొందారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవా- అన్నట్లు మూడువందనములుగా మాతృవందనం కార్యక్రమం అభినందనీయంగా జరగడం, జరుపబడడం ఇప్పటి నవనాగరిక ప్రపంచం అభినందించాలి, గర్వించాలి. 'ఆస్కా'వారికి ప్రముఖాంధ్ర శుభాశీస్సులు!



# మన్నార్‌పోలూరులో అందాల కృష్ణుడు

శ్రీకృష్ణ చరిత సంభరితమైన ఆలయాలు మనకు తెలియనివి ఎన్నో ఉన్నాయ్. ఠక్కున మధుర, బృందావనం, ద్వారక, ఉడిపి, పండరీపురం యని చెబుతాం.

'ముద్దుగారే యశోద ముంగిట ముత్యము వీడు' తిద్దరాని మహిమల దేవకీ సుతుడు అని రెండు పాదముల్లో అన్నమాచార్య స్తుతించారు. బాల్య యవ్వన కౌమారముల్లోనూ శ్రీకృష్ణుడు అందగాడు. ఆయన చరితం మధురం. అపురూపం.

జాంబవతీ, సత్యభామలతో కూడిన శ్రీకృష్ణాలయం – మన ఆంధ్రదేశంలోని నెల్లూరు జిల్లాలో ఉన్నదన్న అపురూప విషయాన్ని తెలుసుకుందాం!

శమంతకమణి నేపథ్యంలో జాంబవంతుడూ శ్రీకృష్ణుడూ హోరాహోరీగా పోరిన ఊరు మన రాష్ట్రంలోనే ఉన్నది. జాంబవతీ, సత్యాభామా సమేతంగా శ్రీకృష్ణుడు వెలసిన ఆలయం...ఒకే ప్రాంగణంలో శ్రీరామకృష్ణుల ఆలయాలు... ఇన్ని విశేషాలు కలగలసిన అద్భుత ఆలయమొకటి మన్నారుపోలూరులో ఉన్నది. నెల్లూరు జిల్లాలోని సూళ్ళూరుపేటకు మూడు కిలోమీటర్ల దూరాన ఉందా గ్రామం.

తొమ్మిదడుగుల భారీ గరుత్మంతుని విగ్రహం. తొమ్మిదిన్నర అడుగుల జాంబవంతుడు... సుగ్రీవ జటాయువులు నిండైన విగ్రహాలు... అద్భుత మైన శిల్పసంపద... అన్నీ కలిస్తే అది మన్నారుపోలూరులోని అళగుమల్లారి కృష్ణస్వామి ఆలయం. వైష్ణవులకు అత్యంత ప్రీతి పాత్రమైన నూటెనిమిది దివ్యక్షేత్రాలలో ఇదికూడా ఒకటని స్థానికుల విశ్వాసం. ఇక్కడి స్వామిని గురించిన ప్రస్తావన మాత్రం బ్రహ్మాండ పురాణంలో కనిపిస్తుంది. 10వ శతాబ్దంలో చోళరాజులు రూపుదిద్దిన దేవళం ఇది. 13వ శతాబ్దంలో నెల్లూరునేలిన మనుమసిద్ధి కాలంలో ఎంతో వైభవంగా వెలిగింది. 18వ శతాబ్దంలో వెంకటగిరి రాజులు ఈ ఆలయానికి 5 గ్రామాలు మాన్యంగా ఇచ్చినట్లు శాసనాలున్నాయ్.

**స్థలపురాణం:** కృష్ణలీలతో సంబంధం ఉన్నదే! శమంతక మణి కథలో మొదలవుతుంది. సూర్యభగవానుణ్ణి ఆరాధించి మెప్పించి శమంతకమణి పొందుతాడు సత్రాజిత్తు. రోజూ ఎనిమిది బారువుల బంగారం అందించే శక్తి దానికుంది. శ్రీకృష్ణుడు ప్రజాక్షేమంకోసం దాన్ని తనకు ఇవ్వమంటాడు. సత్రాజిత్తు అందుకు నిరాకరిస్తాడు. అంతటితో ఊరుకుంటాడు శ్రీకృష్ణుడు. ఆ తర్వాత సత్రాజిత్తు సోదరుడు ప్రసేనజిత్తు ఆ మణిని హారములో ధరించి వేటకు వెళ్లడం. అడవిలో ఒక సింహం ఆ మణిని మాంసం ముక్కగా భ్రమించి ప్రసేనజిత్తును చంపి దాన్ని తీసుకోవడం, ఆ సింహాన్ని జాంబవంతుడు చంపి మణిని తన కుమార్తెకు ఆటవస్తువుగా ఇవ్వడం... ఆ నింద చవితి చంద్రుని చూసిన శ్రీకృష్ణుడిపై పడటం.. మణి జాంబవంతుని దగ్గర ఉందని తెలుసుకుని ఆయన అడవికి బయలుదేరటం... జాంబవంతునితో పోరాడటం... చివరగా జాంబవంతుని ఓడించి మణిని, ఆయన కుమార్తె జాంబవతిని పొందటం ఇదంతా మనం వినాయక చవితి కథలో చదివి తెలుసుకున్నదే. అదిగో సరిగ్గా అక్కడే... మన్నారు పోలూరు ప్రస్తావన వస్తుంది. శ్రీకృష్ణ – జాంబవంతుల మల్లయుద్ధం జరిగింది మన్నారు పోలూరులోని ఐతిహాసం. శ్రీహరి మల్లయుద్ధం చేసిన ఊరు అనే అర్థంలో ఈ ప్రాంతానికి 'మల్ల హరి పోరు ఊరు' అనే పేరు వచ్చిందనీ కాలక్రమంలో అదే మన్నారుపోలూరుగా మారిందనీ అంటారు. అలా ఈ ఆలయంలో మల్లహరి కృష్ణస్వామి పూజలందుకుంటున్నారు. ఆలయం ఎంతో మనోహరంగా ఉండడం వల్ల దేవాలయంలో ప్రతిష్ఠించిన స్వామిని అళగుమన్నారు. (తమిళంలో అళగు అంటే అందం) అని పిలుస్తారు తమిళులు. తొలుత మన రాష్ట్రం మద్రాసు రాష్ట్రంలో భాగమైనందున మనకూ అదే అలవాటైంది. జాంబవతీ సత్యభామా సమేతంగా కృష్ణపరమాత్మ వెలసిన ఇలాంటి విశిష్ట దేవాలయం మనకు దేశంలో మరెక్కడా కనపడదు. ఇంకా ఈ దేవాలయ ప్రాంగణంలో రామమందిరం కూడా ఉంది. ఒకే ఆవరణలో శ్రీకృష్ణ, శ్రీరామమందిరాలు ఉండి వాటికి విడివిడిగా ధ్వజస్తంభాలు, బలిపీఠాలు ఉండటం ఇక్కడి ఆలయంలో మాత్రమే చూస్తాం. ●




నిర్మలమైన మనస్సు, నిశ్చలమైన ఏకాగ్రత, తదేక ధ్యానం కలిగించు ప్రభూ! నీవు తప్ప ఇతఃపరంబెరుగయని ఒక నిమిషం చూడు. ఆయనే పరుగెత్తుకుని వస్తాడు అలా వచ్చేది దేవుడొక్కడే సుమా!

* * *

చిన్నతనంలో బియ్యంలోగానీ, నేలపైగానీ - 'ఓం- నమః శివాయ నమః' అని అక్షరాల్లు దిద్దించినపుడే శివుడు సంతుష్టుడై విద్యా సంపన్నుడు కావాలని ఆశీర్వదిస్తాడు.





# కృష్ణను! సృష్టి, స్థితి, లయలకు సాక్షిని!
# ఛమక్ చమత్కృతుల వాక్స రసాభాషి
# శతావధాని రాళ్ళబండి కవితా ప్రసాద్!!

## నదులను దేవతలుగా కొలిచే సాంప్రదాయం మనది!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభల్లో సాహితీ సూత్రధారి, అవధాన ఘనాపాటి, పండితుడూ, తెలుగు సంస్కృతి కృషి చేస్తున్న అధికారి **రాళ్ళబండి కవితా ప్రసాద్.** రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్‌గా మరోపర్యాయం బాధ్యతలు చేపట్టినాయన గడిచిన కొన్నేళ్ళుగా రాష్ట్రంలో ఆగిపోయిన సాంస్కృతిక ప్రయాణాన్ని మళ్ళీ ఉరకలెత్తించడానికి సన్నద్ధమయ్యారు. సంస్కృతికి మూలాలైన జానపద కళలలకు పునరుజ్జీవం కల్పిస్తున్నారు. ఆయన కృష్ణా నదిపై కురిపించిన ఓ సాహితీ విరజల్లు చదవండి.

కృష్ణ... నాపేరు. నా పేరు పలుకని తెలుగువాడు లేడు. తెలుగునాట నా పేరు ప్రతిధ్వనించని క్షణం ఉండదు. అవును... చెన్నయ్ వాసుల దాహార్తిని కూడా తీరుస్తున్నా. కృష్ణ నేనొక నదిగా మాత్రమే కాదు. సృష్టిలోని పంచభూతాలకు అతీతమైన కాలాన్ని లెక్కించడంలో కూడా సగభాగానికి నా పేరు– కృష్ణపక్షం. నల్లని దానిననా కృష్ణపక్షం! తెలుపునలుపులున్న 'కాలం' అనే చదరంగం పట్టామీద పావుల్ని కదిపే కాలాతీత విఖ్యాతుడైన కృష్ణుడూ– నల్లనివాడే కదా. 'కృష్ణ' అంటే నల్లని అని మాత్రమే కదూ మీకు తెలుసు. 'సర్వ కరోతీతి కృష్ణః' అన్నింటినీ చేసేవాడు అని; 'ద్వైత్యాః కర్షతీతి కృష్ణం' రాక్షసుల్ని నలిపేసేవాడు కృష్ణుడు అనీ, రెండర్థాలు నాకు కూడా ఎందుకు వర్తింపచేయరు? సహ్యాద్రి నుండి బయల్దేరాను. ఏదో పురాణగాథలో 'ఆవు ముఖం' కన్నా 'ఆవుతోక' పూజనీయం అని రాశారు కదూ, అవును మనిషికి ఏ భాగం ఆర్థికంగా లాభిస్తుందో అదే పూజనీయం! మానవ బంధాలు ఆప్యాయతలు– పూజలు– అన్నీ ఆర్థిక సంబంధాలే! ఐనా గొడవేదీ లేదు. సహ్యాద్రి సీమల్లో గోముఖం నుంచే పుట్టాను. అప్పుడు నేను కృష్ణను కాదు. పేరులేదు. శైవలినిని! శిశుశైవలినిని– మహాబలేశ్వరుని సన్నిధిని పుట్టిన– జలవాహినిని... అక్కడనుంచి చూస్తే సముద్రం మైలు లోతులో కనిపిస్తుంది.

అమ్మయ్యో.. ప్రవాహం ప్రారంభించాలి. నదిగామారి సముద్రంలో కలియాలి. నీటి బిందువు బ్రతుకు సింధువులో చేరితేనే బ్రతుకు సార్థకం అనే నానుడిని నమ్మిన జాతి మా నదీ జాతి! అవును నేను నదిని, నా నడకలో కృష్ణ సంగీతం– ఝరిలో కృష్ణ నాదం, నా పదంలో శబ్దం– నా వాహినిలో ధ్వని ఉన్నాయ్.

'ధ్వని– శబ్దం– నాదం' దశలు దాటి నిశ్శబ్దంగా సముద్రంలో సంగమిస్తున్నప్పుడు మహోన్నతమైన జలోపనిషత్తును ప్రవచిస్తున్నట్లు– మౌన –జాగ్రత్ – స్వప్న– సుషుప్తులను దాటి తురీయావస్థను చేరుకున్న సంస్థితి! అవును– సముద్రాన్ని చేరాలి. కాదు చేరుతూ ఉండాలి. నిరంతరం ఈ మూడు జరుగుతూనే వుండాలి. 'సృష్టి స్థితి లయ'లు నిరంతరం జరిగే విశ్వసృష్టిలా నేను– నేను కృష్ణను– నేను సాక్షిని, కాలానికి సాక్షిని, నరజాతి జీవన గమానికి సాక్షిని.

సూర్యుడి నుండి దూరమైపోతున్నప్పుడు భూమాత గుండెలో పొందే విషాద ఆర్ద్రతకు సాక్షిని. వేడెక్కే పుడమితల్లి శరీరంపై చల్లచల్లని చిరుచేతులతో సానుభూతిగా తడిమే రసానుభూతికి సాక్షిని.

లక్షన్నర మైళ్ళ ప్రాంతం గడిస్తేగాని గమ్యం చేరని ప్రయాణం నాది. దారిలో ఎన్నెన్నో నదీనదాలను సమూహపరచుకుని సమాగమనానికి సన్నద్ధం కావాలి. దారిలో చేయెత్తి ఆపిన ఆనటకట్టల దరిని సేదతీరి, పల్లె మాగాణీలలో పంటనై పల్లవించాలి. నాలోని అంతరాంతర జ్యోతస్సీమల్ని విద్యుత్తులో వెలువరించు కోవాలి. దివ్యశక్తులకు ప్రతీకలుగా వెలిసిన దేవాలయాలలోని శక్తి కేంద్రాలను స్పర్శిస్తూ దివ్యతీర్థంగా మారాలి. పుష్కరావర్త మూర్తినై పులకరించాలి.

**మేఘాలఘోషగా ఆవిరైన నా రూపాన్ని నింగి అద్దంలో చూసుకుంటూంటాను. – నాలో ఆకాశం ఉంది.**

**గాలికి సంచరించే కెరటాలందు పరవశిస్తుంటాను. నాలో వాయువుంది.**

**భూమిపైన ఎత్తుపల్లాల రేఖల నడుమ మట్టి వాసనతో దివ్య గంథాన్ని అలుముకుంటాను.– నాలో భూమి ఉంది.**

ఉద్విఘ్నమైన మనోలగ్నంలో చంచలించే విద్యుద్వీచి కరనవు తాను – నాలో అగ్ని ఉంది.

యావజ్జీవ జాతికి రసస్పర్శనిస్తాను. నాలో జలముంది. పంచ భూతాత్మకమైన నా చేరువలో సృష్టి ఉంది. అందుకే పంచభూతాత్మకమైన శరీరం నాలో జలకమాడితే మీలోని సమస్త భూతాలు తమ తమ స్వరూపాను సంధానం' పొందుతాయి. జన్మజన్మల అనుబంధం గుర్తొస్తుంది. నేను మానవజాతి హృదయానికి ఎంత దగ్గరగా ఉన్నానో అనిపిస్తుంది?

కృష్ణ శబ్దంతో మీరు సృష్టిలో మీ కిష్టమైనవాటన్నింటిని పిలుచుకుంటూంటే నాకు ముచ్చటేసింది. నేను మానవ జాతి హృదయానికి ఎంత దగ్గరగా ఉన్నానో అనిపించింది.

కుశద్వీపంలోని మహోన్నత పర్వతాన్ని– కృష్ణ పర్వతం అన్నారు.

చెంగుచెంగున గెంతులు వేసే లేడిపిల్ల– కృష్ణమృగం– కస్తూరీతిలకం పెట్టుకునే కృష్ణయ్యసాక్షిగా అది మీ సొంతం – ఆశనిరాశల జాడలు అల్లంత దూరంలోనే మాయమయ్యే ఎండమావినీ 'కృష్ణ' అంటారెందుకు?

దశదిశలో బరువైన దిశ– నైరుతి.– దాని రాజధానికి కూడా కృష్ణాంజనమే–

అంతెందుకు! భారతాన్ని జయసంహితంగా వెలువరించి వేదవ్యాసుణ్ణి 'కృష్ణ ద్వైపాయనుడు' అంటారు. ఆయుర్వేదాన్ని మొత్తాన్ని అభ్యసించిన ఋషి పేరుకు కూడా కృష్ణత్వాన్ని తగిలించి– కృష్ణాత్రేయుడు అన్నారు –

**వేదానికి ప్రథమాక్షర స్వరూపమైన అగ్నిని 'కృష్ణవర్మ' అని పూజిస్తారు.**

**బెజవాడ కనక దుర్గమ్మను 'కృష్ణ' అని పిలిచే సాధకులున్నారని తెలుసుకదా!**

**భారతాన్ని నడిపించినది కృష్ణుడు. ఆయన చెల్లెలు ద్రౌపది కూడా 'కృష్ణ'.**


**చివరకు అంపశయ్యపై మృత్యువు కోసం ఎదురుచూసే భీష్ముడు కూడా 'కృష్ణాను భౌతిక మహర్షి' రాక కోసం ఎదురు చూస్తాడు. ఆ 'అనుభౌతిక మహర్షి' అనుభూతిలోని కృష్ణ విఖ్యాతి భీష్మునికి తెలుసు.**

**దేవతల సేనాపతి స్కందునకి ప్రధాన సేవకురాలు 'కృష్ణ'. ఆ విషయం శైవ సాధువులకు తెలుసు.**

**కాలానికి ప్రాణనాడిలో కృష్ణత్వం ఉంటుంది. అందుకే 'కృష్ణ' అంటే ప్రతి తెలుగువాడూ బృందావనంలో తులసి మొక్కలా పొంగిపోతుంటారు. కృష్ణ 'కృష్ణ' పాదాలు ధరించిన కాళీయుడు కృష్ణ సర్పమయ్యాడు కదా.**

ఎప్పుడు పుష్కరాలు జరిగినా నాలో నేను పొంగుతుంటాను. పైకి పొంగితే పుష్కరాలుండవు కదా! అప్పుడు మీరే నేనవుతాను. త్వమేవహం: భద్రంతే! మీ కృష్ణ కృష్ణ... బల్లి అరిస్తే కూడా మీరు కృష్ణ కృష్ణ అంటారు. బల్లి అరుపును ఆపేస్తుంది. కృష్ణ పదంలో ఎంత బలం ఉందో! గ్రహించారా? ●

**నదులను మాతలుగా భావించి**
**హారతులిచ్చే సాంప్రదాయం మనదే!**
**గంగతో ప్రారంభించిన ఈ సంధ్యా**
**సమయ కాలపు హారతి గోదావరి,**
**కృష్ణల వరకూ సాగుతూన్నది.**
**మనవన్నీ జీవనదులు జలధుల**
**పవిత్రతను కాపాడలేకపోతున్నాం.**
**హారతులిచ్చిన ప్రయోజనం?**
**- గోటేటి**






# సౌత్ ఇండియన్ ఫిలిమ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయిన కాట్రగడ్డ ప్రసాద్

చెన్నయ్ మహానగరంలో మద్రాసు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచీ సౌత్ ఇండియన్ ఫిలిమ్ చాంబర్ దక్షిణాదిలోని నాలుగు భాషా రాష్ట్రాల (తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం) వారిని కలుపుకుంటూ, నాలుగు భాషలవారినీ- వరుసక్రమంలో అధ్యక్షులుగా ఎన్నుకుంటూ సమర్థులైన కార్యదర్శులూ, సమర్థులైన కార్యవర్గంతో పటిష్ఠంగా పటుతరంగా పనిచేస్తూంది. దక్షిణాది నిర్మాతల్లో, స్టూడియో అధినేతల్లో అగ్రగాములైన కె.ఎస్. వాసన్, కె. సుబ్రహ్మణ్యం, మోడరన్ థియేటర్సు టి.ఆర్. సుందరం, ఎ.వి.యం. చెట్టియార్, బి. నాగిరెడ్డి వంటి మహనీయులందరూ చాంబర్ అభివృద్ధికి పాటుపడ్డారు. నాలుగూ భాషారాష్ట్రాలుగా విడిపోయినప్పటికీనీ సౌత్ ఇండియన్ ఫిలిమ్ చాంబర్‌లో నాలుగు రాష్ట్రాల సినిమావారు కలిసి, మెలసి ఛాంబర్ అభ్యున్నతికి దోహదపడడంలో తెలుగువారి కృషి అపారంగా ఉన్నది. ఛాంబర్‌కు స్వంతభవనం లేనపుడు కూడా నాకు అత్యంత సన్నిహితత్వం ఉన్నది. అప్పుడు కార్యాలయం వుడ్సురోడ్‌లో ఉండేది.

నిర్మాతల మధ్య, సాంకేతిక నిపుణుల మధ్య, స్టూడియోల మధ్య, పంపిణీదారుల మధ్య సమగ్ర సమైక్యతలను పటిష్ఠపరచడంలోనూ, సౌమ్య సౌజన్యభావాలు గల కాట్రగడ్డ ప్రసాద్ అత్యున్న సంఖ్య ఓట్ల మెజారిటితో రావడం ఛాంబర్ అభ్యున్నతికి సోపానం.

ఎడ్వర్టైజింగ్ పబ్లిసిటీ కన్సల్టెంటు నుంచీ చిత్ర పంపిణీదారునిగా, చిత్రనిర్మాతగా ఒక్కొక్క మెట్టే అధిరోహిస్తూ వచ్చిన అనుభవశాలి, అందరి శ్రేయోగామి, అత్యున్నత వాత్సల్యరాశియైన ప్రసాద్‌కు ప్రముఖాంధ్ర శుభాకాంక్షలతోబాటు శుభాశీస్సులనందజేస్తున్నది.

# మలేషియా ఆంధ్రుని లేఖ



సంపాదకులు, ప్రముఖాంధ్ర, శ్రీ గోటేటి శ్రీరామారావు గార్కి

అయ్యా! మ్రొక్కులు! ప్రముఖాంధ్ర రాను రాను ఆధ్యాత్మికంగా మారుచున్నట్లు ఉంది. సుమారు ఏభైశాతం ఆధ్యాత్మికమైపోయింది. నేను మాత్రమే కాదు మలేషియాలో పలువురి అభిప్రాయాలు ఆలకించాను. తిన్నగా తమకు విన్నవించుచున్నాను. తెలుపుచున్నాను.

తెలుగుల చరిత్ర, సాహిత్యం, ధైర్యం, సేవాపరులు (తెలుగుకై), తెలుగు కవులు, పాతకొత్త పాలనవిధానాలు, మార్పులు గురించి తెలిపితే మంచిది. తెలుగువారి నాగరికతలు ముందంజలు, వెనుకబడుట ఎందువలన; ఇప్పుడు వారి ఐక్యమత్యము, కన్నతల్లి తెలుగుమాటపై అలక్ష్యం; తెలుగు పత్రికలు, మాధ్యమాలు, చదువరులు, రాజకీయ నాయకులు తెలుగుమాటపై నిర్లక్ష్యం, తెలుగు సరిగారాని మాధ్యమాలు అంటే నింగోస (Radio), దవ్వు చూపే (దూరదర్శనం) ప్రకటనలు, వార్తలలో ఏభైపాళ్ళు తెలుగు కూడా వాడుటలేదు. తెలుగు చలనపటము, వెండితెరలు, చిన్న తెరలు వాటి రచయితలూ తెలుగును పూర్తిగా వాడుటలేదు. నాలుగే మాటల వాక్యాన్ని తెలుగులోనే మాట్లాడటం లేదు. తెలుగుగడ్డ తెలుగువాళ్ళకు కనువిప్పు కల్గినట్టి రచనలు ఏ సంపాదకులు వేయుటలేదు. ప్రముఖాంధ్రలోనే అటువంటి రచనలు ఉండేవి. ఇప్పుడు సగం తగ్గిపోయినవి.

అందువల్ల, దయచేసి ఈ నా చిన్న అభిప్రాయాన్ని, మనవిని చింతించ ప్రార్థన. మనస్సున నుండిన కోర్కె. ఇక సెలవు.

తెలుగు మ్రొక్కులతో, ప్రముఖాంధ్ర మంచినే కోరు

గోపిశెట్టి శ్రీరాములు

(శ్రీరాములుగారూ! మీ సలహాను శిరసా వహిస్తాం! పాఠకుల అభిమానమే మాకు శ్రీరామరక్ష-సం॥)

## ప్రముఖాంధ్ర హృదయం - ప్రపంచాంధ్రుల సౌరభం!

మేలుకోర తెలుగువాడ- మలేషియా తెలుగువాడు-
మన ఏషియ ముందున్నాడుర!
రాజకీయం వెనుకపెట్టు- రాజభాషగ తెలుగుపెట్టు!
దేశము విడిచిన తెలుగువారు-
తెలుగు భాషను వీడలేదుర-
తెలుగుదేశము (రాష్ట్రము) నున్న నీవూ-
తెలుగురాదని పలుకుటకు సిగ్గులేదా? యెగ్గులేదా-

మలేషియా తెలుగువారు మనకన్నాముందున్నారు. మలేషియా ప్రభుత్వం నిధులు కురిపిస్తున్నది. ఆ సోదరుల అక్షరాల నిండు పొందుపరిచాం : ఓం సాయిరాం!

తేదీ 22/04/2014

గోపిశెట్టి శ్రీరాములు మలేషియా

తేదీ : 22.04.2014

నా మర్యాదకు, గౌరవానికి పాత్రుడైన తెలుగన్నయ్య శ్రీ గోటేటి శ్రీరామారావు గార్కి, తెలుగు మ్రొక్కులతో వ్రాయు సంగతులు

అయ్యా! తాము వ్రాసిన రెండు జాబులు అందినవి. చదివిన తర్వాత తొలిజాబును శ్రీ దత్తో డాక్టరు అచ్చయ్యగార్కి అందజేసితిని. ఆ సమయాన ఒడలు ఆరోగ్యం చాలా బాగాలేదు. చేనాళ్ళు కుదుట లేదు. తమ రెండవ జాబు అందినది. కసింత తిరుగాడు శక్తి కుదిరింది. ఇప్పుడు వారానికి రెండుసార్లు వైద్యుని కలియుట, వైద్యశాలకు వెళ్ళుట, తగినమందులు తినుట ఇట్లు రోజులు గడస్తున్నాయి. తమకు కాసింత డబ్బులు పంపాలని అభిలాష. అనుదినం తమరుని తలచుకుంటాను. ఒక్కన్ని ఎటు వెళ్ళుటకు శక్తి చాలలేదు. తపాలా కార్యాలయమునకు వెళ్ళుటకు కూడ. ఈ జాబు వ్రాయుటకు చాలా ఆలస్యమైంది. అందుకు మన్నించ ప్రార్థన. ఇందులో రూ. 1,500/- రొఖము జతపర్చాను. తమ జవాబును ప్రముఖాంధ్రతో జతపర్చినాను చాలు.

2. ఈ ఏడు మలేషియాలో పాదువైఖరి మలేషియా దేశస్థాయిలో శ్రీజయనామ ఉగాది కొనియాడబడింది. చాల చక్కగా పలు జాతులు వారితో ముఖ్యంగా మా మలేషియా ఉపప్రధానిగారితో, మలేషియా రాజకీయ నాయకునితో అతి విమర్శగా జరిగింది. వాటిని గురించి కొన్ని వివరాలు తెలుపుటకై ప్రకటన పత్రాలు ఇందులో జతపర్చితిని. అవి గమనిస్తే మలేషియాలో శ్రీ జయనామ ఉగాది జరిగిన విధాలు తెలుస్తాయి.

తెలుగు మ్రొక్కులతో, తమ మంచిని, ఆరోగ్యమును కోరే,

గోపిశెట్టి శ్రీరాములు

సెలంగూర్, మలేషియా

(మీ పత్రాలు వచ్చే సంచికలో ప్రచురిస్తాం. - సంపాదకుడు)